రైతు ఆత్మహత్య

వీణవంక, ఫిబ్రవరి 12: ఆర్థిక ఇబ్బందులతో ఓ రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన బొంతుపల్లిలో జరిగింది. ఎస్ఐ వంశీకృష్ణ వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రైతు ముష్క సదయ్య (45) కొంత కాలంగా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాడు. అలాగే కూతరు పెండ్లి ఎలా చేయాలని బెంగ పడేవాడు. దీంతో జీవితంపై విరక్తితో సోమవారం తన పొలం వద్ద మోదుగు చెట్టుకు ప్లాస్టిక్ తాడుతో ఉరేసుకున్నాడు. మృతుడి భార్య ముష్క రేణుక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

జిల్లా క్రీడాశాఖాధికారి బదిలీ

కొత్తపల్లి, ఫిబ్రవరి 12 : జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కీర్తి రాజవీరు బదిలీ అయ్యారు. ఈ మేరకు సోమవారం స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, మంచిర్యాల జిల్లా క్రీడా శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి ఇక్కడికి రానున్నారు.

రేపు ఈవీఎంల మాక్ పోలింగ్

కలెక్టరేట్, ఫిబ్రవరి 12: ఈవీఎం, వీవీ ప్యాట్ల ఎఫ్ఎల్‌సీ మొదటి విడుత మాక్ పోలింగ్ ఈనెల 14న నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ తెలిపారు. ఈవీఎంలను భద్రపరిచిన గదులను సోమవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఇంజినీర్ల బృందంతో మాక్ పోలింగ్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

మానకొండూర్ రూరల్, ఫిబ్రవరి 12: చెంజర్ల గ్రామంలోని యాదవ సంఘంలో నక్క వెంకటమ్మ-యాదగిరి స్వామి యాదవ్ ఎడ్యుకేషనల్ అండ్ స్పోర్ట్స్ ఫౌండేషన్ (హైదరాబాద్) చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థుల గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. కాగా, గ్రంథాలయాన్ని సోమవారం ఫౌండర్ శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించి మాట్లాడారు. గ్రంథాలయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేశారు. ఫౌండేషన్ సభ్యులు నక్క ఉమేశ్‌యాదవ్, ఉపాధ్యాయుడు తిరుపతి, ప్రధాన కార్యదర్శి కుమార స్వామి, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Jammikunta Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to Sheelam Kumaraswamy, S/o: Mallaiah, Age: 38 years, Occ: Self employeed, R/o: H.No. 7-6-4, Keshavapuram village Jammikunta mandal of Karimnagar dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 (Seven days) days from the date of this notice otherwise, later objections will not bind my client in this regard

SCHEDULE OF THE PROPERTY

That land of an extent of 354.00 Square yards in 629 survey number, within the boundaries bounded on:
North: S. Srinivas house
South: S. Kanukamma house
East: KVK Compound
West: Road
Is situated Venkatadrinagar locality Jammikunta village and mandal of Karimnagar dist.
Date: 12-02-2024
Sd/- G. LAXMANA MURTHY, Advocate
Huzurabad. Cell No. 94403 69866

PUBLIC NOTICE

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Jammikunta Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to Arepalli Shivakrishna, S/o: Shankar, Age: 36 years, Occ: Agriculture, R/o: H.No. 8-12/2, Papaiahpally H/o: Bijjigirisharief village Jammikunta mandal of Karimnagar dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 (Seven days) days from the date of this notice otherwise, later objections will not bind my client in this regard

SCHEDULE OF THE PROPERTY

In Papaiahpally H/o: Bijjigirisharief village the survey number 923/D, a RCC slab house bearing number 8-97 total place to an extent of 544.50 Square yards its equivalent to an extent of 455.20 Square meters, in which a constructed RCC slab house was to an extent of 353.08 Square feet's and open place to an extent of 505.27 Square yards, within the boundaries bounded on:
North: Land of V. Lingarao
South: GP Road
East: House of CH. Kanukamma and S. Bhadraiah
West: Land of V. Lingarao
Is situated Papaiahpally H/o: Bijjigirisharief village Jammikunta mandal of Karimnagar dist.
Date: 12-02-2024
Sd/- G. LAXMANA MURTHY, Advocate
Huzurabad. Cell No. 94403 69866

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్లు యగు (1) నేరెళ్ల మహేందర్ తండ్రి: నర్సయ్య, (2) కాంపెల్లి స్వామి తండ్రి: పోచయ్య, (3) దేవునూరి కిష్టయ్య తండ్రి: దుర్గయ్య మరియు (4) యేల్పుల నారాయణ తండ్రి: పోచం, అందరి నివాసం: కరీంనగర్ గార్లు, శ్రీ చింతిరెడ్డి వాసుదేవరెడ్డి తండ్రి: ఎల్లారెడ్డి, నివాసం: గ్రా కన్నాపూర్, మం॥ శంకరపట్నం, జి॥ కరీంనగర్ గారి పేరున పట్టా పాసుబుక్ నెం. T17130070140, ఖాతా నెం. 374 నమోదు కాబడి వీరి సంపూర్ణ స్వాధీన సమస్త హక్కు భుక్తములో ఉన్నటువంటి భూమి కరీంనగర్ జిల్లా, శంకరపట్నం మండలం, కన్నాపూర్ గ్రామ శివారులోని సర్వే నెం.17/b/b లో విస్తీర్ణం ఎ॥ 0.0200 గుంటలు మరియు సర్వే నెం. 17/B/B లో విస్తీర్ణం ఎ॥ 4,3950 గుంటలు మొత్తం విస్తీర్ణం ఎ॥ 5.0150 గుంటల వ్యవసాయ భూమిని కొనుగోలు చేయుటకు తేది: 11-10-2023 రోజున విక్రయ ఒప్పందం కుదుర్చుకొని కొంత డబ్బు బయానాగా చెల్లించి యున్నారు. ఇట్టి భూమికి హద్దులు: తూర్పు: రోడ్, పడమర: గోపు వీరారెడ్డి & గుండబోయిన రాయమల్లు, ఉత్తరం: ఎస్.సి. కాలనీ, దక్షిణం: పిన్‌రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కావున పైన తెలిపిన భూమి పై ఎవరికైన ఎవైనా ఆక్షేపణలు, అభ్యంతరములు ఉన్నయెడల సంబంధిత ఒరిజినల్ దస్తావేజులతో ఈ ప్రకటన వెలుబడిన తేదీ నుండి వారం (7) రోజులలోగా ఈ క్రింది అడ్రస్ సంప్రదించగలరు. గడువు దాటిన తరువాత నా క్లయింట్లు మిగతా డబ్బులు చెల్లించి, నా క్లయింట్ల పేరునగాని, వారు సూచించిన వారి పేరుగాని రిజిస్ట్రేషన్ చేయించుకోగలరు. తరువాత వచ్చిన, ఆక్షేపణలు చెల్లనేరవు.
తేది:12-02-2024
ఇట్లు: Sd/- డా॥జి. కొమురయ్య, న్యాయవాది
ఇ.నెం.3-7-92, శ్రీరామ టెంపుల్ ఎదురుగా,
వావిలాలపల్లి, కరీంనగర్. సెల్: 9440008833

కరీంనగర్‌లో మార్కండేయ చిత్రపటం వద్ద పట్టణ పద్మశాలీ సంఘం నాయకులు

ఘనంగా మార్కండేయ జయంతి

హుజూరాబాద్‌టౌన్/గంగాధర/కరీంనగర్‌రూరల్, ఫిబ్రవరి 12: హుజూరాబాద్ పట్టణంలో చేనేత సహకార, మండల పద్మశాలీ సంఘం, టీఆర్‌పీఎస్, చేనేత ఐక్యవేదిక ఆధ్వర్యంలో మార్కండేయస్వామి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే, గంగాధర మండ లం మధురానగర్, కరీంనగర్ రూరల్ మండలం చెర్లభూత్కూర్‌లో పద్మశాలీ సంఘాల ఆధ్వర్యంలో మార్కండేయ స్వామి చిత్రపటాన్ని ప్రత్యేక వాహనంలో ఉంచి శోభాయాత్ర నిర్వహించారు. ఆయా సంఘాల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఆయా కార్యక్రమాల్లో చేనేత సహకార సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఉపేందర్, యాదగిరి, పద్మశాలీ సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాజేందర్, శ్రీనివాస్, చేనేత ఐక్యవేదిక రాష్ట్ర సమాచార కార్యదర్శి భాస్కర్, డివిజన్ అధ్యక్షుడు సాయి, మహిళా విభాగం కార్యదర్శి రాణి, టీఆర్‌పీఎస్ జిల్లా కో కన్వీనర్ శ్రీనివాస్, మండలాధ్యక్షుడు సత్యనారాయణ, టౌన్ కన్వీనర్ చంద్రశేఖర్, పద్మశాలీ సంఘం గంగాధర మండలాధ్యక్షుడు సత్యనారాయణ, ఆయా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యానగర్, ఫిబ్రవరి 12: పద్మశాలీ గోత్ర నామాలు కలిగిన వంశవృక్ష క్యాలెండర్‌ను కరీంనగర్ పట్టణ పద్మశాలీ సంఘం అధ్యక్షుడు గడ్డం శ్రీరాములు సోమవారం ఆవిష్కరించారు. క్యాలెండర్‌ను గంగుల దిలీప్ ముద్రించారు. అనంతరం మార్కండేయ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో మొర రాజేశం, గుడిమల్ల శ్రీకాంత్, ఆంజనేయులు, కనకయ్య, చంద్రశేఖర్, వెంగల్‌దాస్ అశోక్, సుభాష్ పాల్గొన్నారు.

ఆవేదన చెప్పి... అర్జీ అందజేసి

- ప్రజావాణిలో 212 మంది ఫిర్యాదులు
- పరిశీలించి చర్యలకు ఆదేశించిన కలెక్టర్ పమేలా సత్పతి

కలెక్టరేట్, ఫిబ్రవరి 12: నగరంలోని కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో పలువురు బాధితులు తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులపై కలెక్టర్‌కు విన్నవించి, అర్జీలు అందజేశారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 212 మంది అధికారుల నిర్లక్ష్యంతో సుదీర్ఘకాలంగా తాము పడుతున్న ఇబ్బందులపై ఫిర్యాదులు సమర్పించారు. వీటన్నింటిని ఓపికగా పరిశీలిస్తూ, సమస్యలు సత్వరమే పరిష్కరించాలంటూ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అలాగే, ప్రతి శాఖ నుంచి విధిగా బాధ్యత గల అధికారి ప్రజావాణికి హాజరై, బాధితులు అందజేసే ఫిర్యాదులు స్వీకరించాలని, లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

మెగా డీఎస్సీలో అవకాశం కల్పించాలి

మెగా డీఎస్సీలో తమకు అవకాశం కల్పించాలని జిల్లాలోని ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్ విభాగాల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ పమేలా సత్పతికి వినతిపత్రం అందజేశారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో తెలంగాణ ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్ అన్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రతినిధులు పోలోజు సదాచారి, పొద్దుల రాజశ్రీ, ములుగూరి సుమలత, తిరుపతి, తదితరులున్నారు.

ప్రైవేట్ స్థలంలో జీపీ భవన నిర్మాణం

బొమ్మకల్‌లో మాజీ సర్పంచ్ ప్రైవేట్ స్థలంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణం చేపట్టి, బిల్లు పొందాడని గ్రామస్తులు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సర్వేనంబర్ 17/ఏలోని ప్లాటు నంబర్ 1 (డాక్యుమెంట్ 12384/2021) లో భవనం నిర్మించగా, ఈ ప్లాటు అవంచ ఆర్తీకరెడ్డి భర్త గంగారెడ్డికి చెందినదని గ్రామస్తులు ఆధారాలు కలెక్టర్‌కు అందజేశారు. ఈభవన నిర్మాణానికి అయిన ఖర్చులో రూ.8లక్షల వరకు ఇప్పటికే బిల్లులు డ్రా చేసినట్లు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై విచారణ చేపట్టాలని కలెక్టర్‌ను కోరారు.

శ్రీవారి బ్రహ్మోత్సవాలకు వేళాయె

- రేపు అధ్యయనోత్సవాలతో ప్రారంభం
- 15 నుంచి బ్రహ్మోత్సవాలు
- అట్టహాసంగా ఏడు రోజుల పాటు వేడుకలు
- దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు

బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన ఆలయం

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, తదితరులు

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 12: కరీంనగర్ మార్కెట్ రోడ్డులోని వేంకటేశ్వర స్వామి సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాలకు వేళయింది. బుధవారం అధ్యయనోత్సవాలతో ప్రారంభమయ్యే వేడుకలు, ఏడురోజుల పాటు అంగరంగ వైభవంగా జరుగనుండగా, ఆలయ ప్రాంగణమంతా సుందరంగా ముస్తాబైంది. ఎనిమిదో రోజు శోభాయాత్ర కనులపండువగా సాగనుండగా, యంత్రాంగం ఏర్పాట్లన్నీ పూర్తి చేసింది. ఈ మేరకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఆలయ ఈవో ఉడుతల వెంకన్న, వ్యవస్థాపక ధర్మకర్తలు చకిలం శ్రీనివాస్, చకిలం గంగాధర్ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాల కరపత్రం ఆవిష్కరించారు. ఇప్పటికే ఆలయ పరిసరాలన్నీ ముస్తాబు చేయడంతోపాటు నగరంలోని పలు వీధులు, ప్రధాన చౌరస్తాలు వేంకటేశ్వరస్వామి లైటింగ్, బ్రహ్మోత్సవాలను ప్రతిబింబించే నమూనాలలో తీర్చిదిద్దారు. ఇందులో గతేడాది మాదిరే స్వామి వారి కల్యాణం, పుష్పాభిషేకం, చక్రస్నానం కోసం అమరవీరుల స్థూపం వరకు వేదికను నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇతర దేవస్థానాలకు భిన్నంగా ఏకశిలపై వెలసిన మార్కెట్ రోడ్డు వేంకటేశ్వరస్వామికి ఎంతో ప్రాశస్త్యం ఉన్నది. 150 ఏళ్ల పురాతన ఆలయంగా.. చరిత్రకు సాక్షంగా నిలుస్తున్నది.

ఉత్సవాల వివరాలు..

ఈనెల 14న సాయంత్రం అధ్యయనోత్సవాలతో వేడుకలు ప్రారంభమవుతాయి, 15న బ్రహ్మోత్సవాలకు అంకురార్పన, పుట్టమన్ను తీసుకురావడం, సహస్ర కళశాభిషేకం, విశ్వక్సేన ఆరాధన, రక్షాబంధనం, ధ్వజాదివాసం, సాయంత్రం శేషవాహన సేవ ఉంటాయి. 16న గోమాత పూజ, యాగశాల ప్రవేశం, అగ్ని ప్రతిష్ఠ, ఉదయం సూర్యప్రభ వాహన సేవ, సాయంత్రం చంద్రప్రభ వాహన సేవ ఉంటాయి. 17న నిత్యహోమం, పూర్ణాహుతి, కల్పవృక్ష వాహన సేవ, పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో సారె సమర్పణ, సాయంత్రం అశ్వవాహన సేవ, గణవాహన సేవ ఉంటాయి. ఆ తర్వాత ప్రకాశం గంజ్‌లోని వరసిద్ధి వినాయక మండపం నుంచి ఎదుర్కోళ్ల ఉత్సవం ఉంటుంది. 18న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి, లక్ష్మీ నారాయణుల కల్యాణ మహోత్సవం జరుగుతుంది. సాయంత్రం 'గరుడ వాహన సేవ' ఉంటుంది. 19న సుప్రభాత సేవ, అన్నకూటోత్సవం, తిరుమల తిరుపతి వేద పండితులచే నిత్యహోమం, పూర్ణాహుతి, బలిహరణం, సింహవాహన సేవ, సాయంత్రం సహస్ర దీపాలంకరణ, హనుమత్ వాహన సేవ ఉంటాయి. 20న మహాపూర్ణాహుతి, వసంతోత్సవం, చక్రస్నానం, సాయంత్రం పుష్పయాగం, ధ్వజారోహణం, ఏకాంత సేవ ఉంటాయి. 21న సాయంత్రం మార్క్‌ఫెడ్ గ్రౌండ్ నుంచి 'శోభాయత్ర' తో ఉత్సవాలు ముగుస్తాయి.

భక్తులకు ఏర్పాట్లు చేశాం

వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం చేశాం. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నం. దేవాదాయశాఖతో పాటు అన్ని శాఖల సమన్వయంతో ముందుకు సాగుతున్నాం.

–ఉడుతల వెంకన్న, కార్యనిర్వహణాధికారి

విజయవంతం చేయాలి

బ్రహ్మోత్సవాలకు సకల సౌకర్యాలతో ఏర్పాట్లు చేశాం. 14న అధ్యయనోత్సవాలతో వేడుకలు ప్రారంభమై, 21న శోభాయాత్రతో ముగుస్తాయి. ఆలయంలో ప్రతి రోజూ దాతల సహకారంతో అన్నదానం ఏర్పాటు చేశాం. ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలి.

– చకిలం శ్రీనివాస్, వ్యవస్థాపక ధర్మకర్త

ప్రతి రోజూ సాంస్కృతిక కార్యక్రమాలు

14న సాయంత్రం ఆలయంలో చాగంటి కోటేశ్వర్‌రావు ప్రవచనాలు ఉంటాయి. ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం స్వామి వారి వాహన సేవ, సినీ నేపథ్య గాయకులతో భక్తి పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. భక్తులు పెద్ద సంఖ్యలో తరలి రావాలి.

– చకిలం గంగాధర్, వ్యవస్థాపక ధర్మకర్త

పోస్టర్ ఆవిష్కరణ

తెలంగాణచౌక్/చిగురుమామిడి ఫిబ్రవరి 12: కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 16న నిర్వహించే గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని జిల్లా పబ్లిక్ ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పున్నం రవి పిలుపునిచ్చారు. సోమవారం బంద్‌కు సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కమిటీ నాయకులతో కలిసి కరీంనగర్‌లో ఆవిష్కరించారు. చిగురుమామిడిలోని హమాలీ సంఘ కార్యాలయంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి శ్రీలత ఆధ్వర్యంలో సీఐటీయూ, ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈనెల 16న చేపట్టే దేశవ్యాప్త సమ్మెకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు.

కళలతో శాస్త్రీయ దృక్పథం పెంపొందుతుంది

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 12: కళలతో శాస్త్రీయ దృక్పథం పెంపొందుతుందని డీఈవో సీహెచ్‌వీఎస్ జనార్దన్ రావు పేర్కొన్నారు. నగరంలోని ధన్గర్‌వాడీ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో 'సుస్థిర సమగ్రాభివృద్ధికి సైన్స్' అంశంపై విద్యార్థులకు కవిత్వం, చిత్రలేఖనం, ఉపన్యాస, పాటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఈవో జనార్దన్ రావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. రాష్ట్ర పరిశీలకుడు అనిల్ నతేశన్, జిల్లా సైన్స్ అధికారి చాడ జైపాల్ రెడ్డి, జిల్లా నోడల్ అధికారి కోట లక్ష్మీరెడ్డి, డీసీఈబీ సెక్రటరీ మారం స్వదేశీ కుమార్, అకాడమిక్ మానిటరింగ్ అధికారి కర్ర అశోక్ రెడ్డి, నాగేశ్వర రావు, శశికాంత్ రెడ్డి, సరిత, గాజుల రవీందర్, కేబీ శర్మ, సుధాకర్, లక్ష్మణ్, శ్రీలత, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

వీణవంక, ఫిబ్రవరి 12: బాల్య వివాహాలను అరికట్టి, ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలని ఎంపీపీ ముసిపట్ల రేణుకాతిరుపతిరెడ్డి అధికారులకు సూచించారు. మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ ఆధ్వర్యంలో బాలల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ముసిపట్ల రేణుక మాట్లాడుతూ... 18 ఏండ్ల లోపు ఆడపిల్లలకు, 21 ఏండ్ల లోపు మగ పిల్లలకు వివాహం చేయడం చట్టరీత్యా నేరమన్నారు. బాల్య వివాహాలను జరిపించిన, ప్రోత్సహించిన రెండేండ్ల జైలు, రూ. లక్ష జరిమానా విధిస్తారన్నారు. సమావేశంలో తహసీల్దార్ తిరుమల్‌రావు, ఎంపీవో ప్రభాకర్, ఎస్ఐ వంశీకృష్ణ, ఐకేపీ ఏపీఎం కొమురయ్య, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్‌లో షార్ట్ సర్క్యూట్

రాంనగర్, ఫిబ్రవరి 12: నగరంలోని కలెక్టరేట్ సమీపంలో గల యూనియన్ బ్యాంక్‌లో సోమవారం ఉదయం మంటలు వ్యాపించాయి. వివరాల్లోకి వెళ్తే.. బ్యాంక్ తెరిచిన కొద్దిసేపటికే షార్ట్ సర్క్యూట్‌తో స్టోర్ రూంలో మంటలు వ్యాపించాయి. వెంటనే అప్రమత్తమైన బ్యాంక్ సిబ్బంది ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో స్టోర్ రూంలోని ఫైళ్లు మంటల్లో కాలిపోయాయని, ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం సంబంధించిన లేదని బ్యాంక్ అధికారులు తెలిపారు.

ఉద్యోగికి సన్మానం

గంగాధర, ఫిబ్రవరి 12: ఇస్లాంపూర్‌కు చెందిన నేరెళ్ల మానస స్టాఫ్ నర్స్ ఉద్యోగం సాధించగా సోమవారం గ్రామ పంచాయతీ ఆవరణలో మాజీ సర్పంచ్ అనిత-ఆదిమల్లు సత్కరించారు. గ్రామస్తులు ముత్యం రెడ్డి, అనసూయ, మహేందర్, లావణ్య, శ్రీధర్, బాలరాం పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★I, DUDAM SWAPNA R/o. 1-8-40/1, PADMA NAGAR, VILLAGE AND MANDAL SIRCILLA, DIST; RAJANNA SIRCILLA, TS Changed My Name As GORITYALA NANDITHA W/o. GORITYALA MADHU BABU.
NT-paramesh goud

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఆయా శాఖల ఉద్యోగులతో టీఎన్జీవోస్ నాయకులు

డైరీల పంపిణీ

కొత్తపల్లి, ఫిబ్రవరి 12: టీఎన్జీవోస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన డైరీలను సోమవారం ఆయా ప్రభుత్వ విభాగాల్లోని సంఘం సభ్యులకు పంపిణీ చేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం, ఎస్సారార్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో ఉద్యోగులకు అందజేశారు. అంతకు ముందు టీఎన్జీవోస్ నాయకులను ఆయా శాఖల ఉద్యోగులు, సిబ్బంది శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో సంఘం ప్రధాన కార్యదర్శి సంగెం లక్ష్మణ్‌రావు, రూరల్ అధ్యక్షుడు మారుపాక రాజేశ్ భరద్వాజ్, అర్బన్ కార్యదర్శి వెలిచాల సుమంతరావు, మున్సిపల్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఆంజనేయులు, ఎస్ఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా. రామకృష్ణ, కళాశాల ఎన్జీవోల సంఘం అధ్యక్షుడు నాగరాజు, నాయకులు ఖలీల్, సురేందర్‌రెడ్డి, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కోట రామస్వామి, నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ దుస్తులు, ఐడీ కార్డుల పంపిణీ

చొప్పదండి, ఫిబ్రవరి 12: రేవెల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం లక్షెట్టిపేటకు చెందిన ఆవునూరి శివ రూ.15వేల విలువైన స్పోర్ట్స్ దుస్తులు, ఐడీ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈవో వేణుకుమార్, హెచ్ఎం ఆనందం, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుమార్, మాజీ సర్పంచ్ లింగమ్మ, మాజీ ఉప సర్పంచ్ కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు

చదువులో రాణించాలి

జమ్మికుంట, ఫిబ్రవరి 12: విద్యార్థులు చదువులో గొప్పగా రాణించి, ఉన్నత స్థానాలకు చేరుకోవాలని పీఎంకే ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పల్లె ప్రభాకర్‌గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు. కోరపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో రెండు నెలల క్రితం పీఎంకే ఆధ్వర్యంలో బండారి రమ్యను విద్యా వలంటీర్‌గా ఏర్పాటు చేశారు. కాగా రమ్యకు మొదటి నెల వేతనాన్ని ప్రధానోపాధ్యాయుడు సమ్మయ్య సమక్షంలో సోమవారం పల్లె ప్రభాకర్‌గౌడ్ అందజేశారు. ఇక్కడ ఫౌండేషన్ నిర్వాహకులు రవి, రంజిత్‌కుమార్, రాజయ్య, గోపి, సంపత్, వీరస్వామి, ఉపాధ్యాయులు ఉన్నారు.

భగవద్గీత ప్రచారం

జమ్మికుంట, ఫిబ్రవరి12: త్రైత సిద్ధాంత ఆదికర్త ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి రచించిన త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ గ్రంథాలను ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. కోరపల్లిలో త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞానవేదిక హుజూరాబాద్ కమిటీ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మాఘ మాసాన్ని పురస్కరించుకొని భగవద్గీత సారాంశాన్ని ప్రజలకు వినిపించారు. భగవద్గీతలను పంపిణీ చేశారు.

ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్న గ్రామస్తులు

కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 12: మండలంలోని దుర్శేడ్ గ్రామంలో చేగుర్తి వాగు నుంచి ఇసుక రవాణాను సోమవారం గ్రామస్తులు అడ్డుకున్నారు. గ్రామంలో నుంచి ఇసుక ట్రాక్టర్ల రాకపోకలతో దుమ్ము లేచి అనారోగ్యానికి గురవుతున్నామన్నారు.

వేతనాలు చెల్లించాలని కార్మికుల ధర్నా

హుజూరాబాద్‌టౌన్, ఫిబ్రవరి 12: వేతనాలు చెల్లించాలని మున్సిపల్ కార్మికులు ధర్నా చేశారు. సోమవారం విధులను బహిష్కరించి మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులు ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక, కమిషనర్ సమ్మయ్య వచ్చి వేతనాలు రెండు రోజుల్లో చెల్లిస్తామని నచ్చజెప్పారు. దీంతో కార్మికులు ఆందోళన విరమించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఎండీ అజ్జు, ఉపాధ్యక్షులు సరోజన, సమ్మక్క, క్రాంతికుమార్, మొగిలి, కోశాధికారి రాజేశ్వరి పాల్గొన్నారు.

రైతు మల్లికార్జున్ రెడ్డికి ఉత్తమ పురస్కారం

చొప్పదండి, ఫిబ్రవరి 12: సూర్యపేట జిల్లా గడ్డిపల్లిలోని కృషి విజ్ఞాన కేంద్రంలో సోమవారం నిర్వహించిన రైతు సదస్సు, వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శనలో మండలంలోని పెద్దకుర్మపల్లికి చెందిన జాతీయ ఉత్తమ రైతు అవార్డు గ్రహీత మల్లికార్జున్ రెడ్డి డిస్ట్రిక్ట్ మిలియనీర్ ఫార్మర్ ఆఫ్ ఇండియా అవార్డు అందుకున్నారు. మల్లికార్జున్‌రెడ్డి మాట్లాడుతూ, అవార్డు రావడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

దారికి అడ్డుగా ప్రహరీ నిర్మిస్తున్నారని వినతి

శంకరపట్నం, ఫిబ్రవరి 12: కొత్తగట్టులోని 6వ వార్డుకు వెళ్లే దారిని కొందరు ఆక్రమిస్తున్నారని కాలనీవాసులు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీవాణికి వినతిపత్రం అందజేశారు. కొందరు దారిని ఆక్రమించి అడ్డుగా గోడ నిర్మిస్తున్నారని విన్నవించారు. విచారణ జరిపి దారి ఆక్రమణకు గురికాకుండా చూడాలని విన్నవించారు. ఇక్కడ స్వామి, సంపత్, కుమారస్వామి, రాజు ఉన్నారు.

ఉపాధ్యాయుడికి సత్కారం

తిమ్మాపూర్ రూరల్, ఫిబ్రవరి 12: నేదునూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేసి ప్రధానోపాధ్యాయుడిగా ఉద్యోగోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న మనోహర్ రెడ్డిని ఎంపీటీసీ కనకం కొమురయ్య ఆధ్వర్యంలో సోమవారం సత్కరించారు. ఎంఈవో శ్రీనివాస్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

పోలీసు కస్టడీలో తోట శ్రీపతిరావు

రాంనగర్, ఫిబ్రవరి 12: భూ కబ్జాకు పాల్పడి అరెస్ట్ అయి జైల్లో ఉన్న ఆర్టీఏ మెంబర్ తోట శ్రీపతిరావును పోలీసులు సోమవారం కస్టడీలోకి తీసుకున్నారు. కరీంనగర్‌లోని వివేకానందపురి కాలనీకి చెందిన అనుమండ్ల రవీందర్ తీగలగుట్టపల్లిలో ఇంటి నిర్మాణం చేపట్టగా పిల్లర్లను కూల్చి భూఆక్రమణకు పాల్పడిన తోట శ్రీపతిరావును ఈనెల 6న అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే. కాగా, జైల్లో ఉన్న శ్రీపతిరావును పై కేసుకు సంబంధించి మరింత కీలక సమాచారం సేకరించేందుకు కోర్టు అనుమతి మేరకు సోమవారం ఉదయం 10.30 నుంచి మంగళవారం మధ్యాహ్నం 3.00 గంటల వరకు కరీంనగర్ రూరల్ ఇన్‌స్పెక్టర్ ప్రదీప్‌కుమార్ పోలీస్ కస్టడీకి తీసుకున్నట్లు సమాచారం. కరీంనగర్‌లోని శ్రీపతిరావు ఇంట్లో సోదాలు జరిపినట్లు తెలిసింది. ఇట్టి సోదాల్లో నమోదైన కేసుకు సంబంధించిన పలు కీలక డాక్యుమెంట్లు లభించాయని, వాటిని కరీంనగర్ రూరల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

విరాళాల సేకరణ

విరాళాలు సేకరిస్తున్న మేయర్ సునీల్‌రావు సతీమణి అపర్ణ, తదితరులు

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 12: జిల్లా కేంద్రంలోని సప్తగిరికాలనీ కోదండ రామాలయంలో మండల పునఃనిర్మాణం కోసం విరాళాల సేకరణ చేపట్టారు. మేయర్ వై సునీల్ రావు ప్రాతినిధ్యం వహిస్తున్న 33వ డివిజన్ (భగత్‌నగర్)లో వికాస తరంగిణి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో మేయర్ సతీమణి వై అపర్ణ, వికాస తరంగిణి బాధ్యులు పాల్గొన్నారు.

డాక్టర్‌ను సస్పెండ్ చేయడం సరికాదు

విద్యానగర్, ఫిబ్రవరి 12: కామారెడ్డి ప్రభుత్వ ప్రధాన దవాఖానలోని ఐసీయూలోని రోగిని ఎలుక కరిచిన ఘటనలో సంబంధం లేని డాక్టర్‌ను బాధ్యున్ని చేసి సస్పెండ్ చేయడాన్ని ఐఎంఏ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రామ్ కిరణ్ ఖండించారు. సస్పెండ్ చేసిన డాక్టర్‌ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత వైద్యుడికి ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ జీ వెంకటరెడ్డి, డాక్టర్లు అలీం, జగన్‌మోహన్ రావు, కిషన్, లక్ష్మణ్, రాజేందర్, సురేశ్ సంఘీభావం తెలిపారు.

విద్యార్థులకు అవగాహన

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 12: జిల్లా కేంద్రంలోని కిమ్స్ డిగ్రీ, పీజీ కళాశాలలో శివ శివాని ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఉన్నత చదువులపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ది హిందూ విశ్రాంత జీఎం పీ రంగారెడ్డి మాట్లాడుతూ, మేనేజ్‌మెంట్ రంగంలో ఉపాధి, ఉద్యోగావకాశాల గురించి వివరించారు. శివ శివాని ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ సుభాష్ తేజ్, కిమ్స్ విద్యా సంస్థల వైస్ చైర్మన్ సాకేత్ రామారావు, ప్రిన్సిపాళ్లు అర్జున్ రావు, అనుష్ రెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

నిధులు కేటాయించాలి

తెలంగాణచౌక్, ఫిబ్రవరి 12: రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శనిగరపు రజినీకాంత్ డిమాండ్ చేశారు. నగరంలోని సంఘ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యారంగానికి 7 శాతం నిధులు కేటాయించడం అన్యాయమని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో 15 శాతం నిధులు కేటాయిస్తామని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మాట మార్చిందని మండిపడ్డారు.

ఎస్సెస్సీ ఇంటర్నల్ మార్కుల తనిఖీలు ప్రారంభం

హుజూరాబాద్‌టౌన్/మానకొండూర్ రూరల్, ఫిబ్రవరి 12: పదో తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కుల తనిఖీలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల పదో తరగతి ఇంటర్నల్ మార్కులను ఈ నెల 12 నుంచి 16 వరకు తనిఖీ బృందాలు తనిఖీ చేయనున్నాయి. సోమవారం హుజూరాబాద్ మండలంలో ఆరు బృందాలు ఇంటర్నల్ మార్కుల తనిఖీలు ప్రారంభించాయని హుజూరాబాద్ ఎంఈవో నరసింహారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో టీం లీడర్లు మహేందర్ రెడ్డి, శోభారాణి, సుధాకర్‌రెడ్డి, సమ్మిరెడ్డి, అనురాధ, తిరుమల, సీఆర్పీలు రంగు దామోదర చారి పాల్గొన్నారు. మానకొండూర్ మండలం చెంజర్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో మానిటరింగ్ టీమ్ సోమవారం సందర్శించినట్లు ప్రధానోపాధ్యాయుడు హఫీజ్ ఖురేషి తెలిపారు. టీమ్ లీడర్ వెంకట్రామిరెడ్డి, సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, జయరాజ్ విద్యార్థుల రికార్డులను పరిశీలించి, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. వారి వెంట ఉపాధ్యాయులు సమ్మి రెడ్డి, లక్ష్మణ్ రావు, పద్మజ, వసుమతి, శ్రీలత, తదితరులున్నారు.

వైభవంగా వేంకటేశ్వర స్వామి కల్యాణం

హుజూరాబాద్‌టౌన్/జమ్మికుంట, ఫిబ్రవరి 12: హుజూరాబాద్‌లోని క్యాంపులో వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. సోమవారం రాత్రి శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కల్యాణంలో ఆలయ ప్రధాన అర్చకులు నందకిశోరచార్యులు, అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు శివకుమార్, కొండల్‌రెడ్డి, ఎస్సారెస్పీ ఉద్యోగులు పాల్గొన్నారు. మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంట లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలో సోమవారం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి, స్వామివారి కల్యాణం నిర్వహించారు. ఇక్కడ మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు, కౌన్సిలర్లు బోగం సుగుణ, దయ్యాల శ్రీనివాస్, నాయకుడు వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

రేపు సామూహిక అక్షరాభ్యాసాలు

హుజూరాబాద్‌టౌన్, ఫిబ్రవరి 12: రంగనాయకులగుట్ట వద్ద గల శ్రీపాటిమీది ఆంజనేయస్వామి జ్ఞాన సరస్వతీదేవి ఆలయంలో బుధవారం సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహిస్తున్నట్లు ప్రధాన అర్చకుడు తిరుమాచార్యులు, ఆలయ కమిటీ నిర్వాహకుడు శ్రీనివాస్ సోమవారం తెలిపారు. వసంత పంచమి సందర్భంగా అమ్మవారికి విశిష్ట అభిషేకం, సహస్ర నామార్చన, హారతి నిర్వహిస్తామని వారు తెలిపారు.

నక్షత్ర కుండాత్మక మహాయాగం

వీణవంక, ఫిబ్రవరి 12: మామిడాలపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో 27 నక్షత్రాలకు సోమవారం నక్షత్ర కుండత్మాక మహాయాగం నిర్వహించారు. మయూరగిరి పీఠాధిపతులు నమిలికొండ రమణాచార్యస్వామి ఆధ్వర్యంలో సుమారు 246 జంటలతో యజ్ఞాన్ని జరిపించా రు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేసి, మహాన్నదా నం నిర్వహించారు. సాయంత్రం శకటోత్సవం కన్నుల పండువగా జరిపించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండ సుజాతాకిషన్‌రెడ్డి, ఎంపీటీసీ మూల రజితాపుల్లారెడ్డి, ఆలయ అధ్యక్షుడు సత్యనారాయణ పాల్గొన్నారు.

జమ్మికుంట: లక్ష్మీ చెన్నకేశవస్వామి కల్యాణం జరిపిస్తున్న అర్చకులు